# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య



www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 23 నవంబర్ 2024 , పేజీలు 05


### వివరాలు పొరపాట్లు లేకుండా

## స్పష్టంగా నమోదు చేయాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల గణన సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో



ఎన్యుమరేషన్ బ్లాక్ను కేటాయించి ఎన్యుమరేటర్ల ద్వారా ఆయా బ్లాక్లోని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం జరిగిందని, ఇట్టి సమాచారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో పూర్తి స్థాయిలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్ల తమకు కేటాయించిన మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వ పోర్టల్లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా వేగవంతం చేయాలని, జిల్లాలో 562 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కొక్కరికి 300 కుటుంబాల సమాచారం అందించడం జరుగుతుందని, ఒక రోజులో కనీసం – 30 కుటుంబాలకు తగ్గకుండా సమాచారం పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ లోగా వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, వీలైతే బదిలీల పద్ధతిలో ప్రక్రియ కొనసాగించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ఆపరేటర్లు డాటా ఎంట్రీలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పైఅధికారులను సంప్రదించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు నమోదు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







3 లో


### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే

## ఈపి ఆపరేటర్స్కు న్యాయం జరిగేది ఎప్పుడు ?

### - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు



రామకృష్ణాపూర్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్. సింగరేణి సంస్థ స్థాపించిన అప్పటినుండి బొగ్గు ఉత్పత్తిలో ప్రత్యక్ష పాత్రలో ఉన్నటువంటి ఆనాటి కోల్ పిల్లర్స్ కాలక్రమేనా నేటి ఆపరేటర్స్గా మారి సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో ముందు వుండే కార్మికులను యాజమాన్యం సమయానికి గ్రేడ్ ఇవ్వక కార్మిక కుటుంబాలపై ఆర్థికగా కడుపుపై కొట్టడం సరి కాదని, ఆపరేటర్గా ట్రైనింగ్లో ఉన్నప్పటినుండే బేసిక్ మిషనరీ ఏ గ్రేడ్ నడుపుతున్న ఈ పి ఆపరేటర్స్ని చిన్నచూపు చూడడం వారి మనోభావాలను దెబ్బతీసినట్టేనని, ఒకప్పుడు ఆపరేటర్స్ అంటే గౌరవపదమైన ఉద్యోగంగా భావించే కార్మికులందరూ ....

మిగితా2లో

## వృద్ధాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

**మంచిర్యాల టౌన్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి వృద్ధాశ్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కూతురు,అల్లుడు అనూహ్య అనురాగ్ నూతన దంపతులు ఆధ్వర్యంలో సుమారు 25000/- విలువగల నిత్యావసరాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ నూతన జంటకు ఆశీర్వచనము చేసి నిండు నూరేళు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోనియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,అశ్రమ అధ్యక్షులు లింగమూర్తి,ప్రధానకార్యదర్శి మిట్టపల్లి మధు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువత తమ భవిష్యత్తును బంగారుమయంగా మార్చుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

యువత తమ భవిష్యత్తును బంగారు మయంగా మలచుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతకు నిర్వహించిన కార్యక్రమంలో ధర్మసేవ స్వచ్ఛంద సంస్థ–హైదరాబాద్ ప్రతినిధులు రిషాంత్ రెడ్డి, శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత తమ కెరీర్ ను సరైన మార్గంలో ఎంచుకుని మంచి భవిష్యత్తును తయారు చేసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకోవాలని, ఎందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. ముఖ్యంగా యువత నైపుణ్యత వైపు దృష్టిసారించాలని, మానసికంగా దృఢంగా ఉండాలని, చెడు మార్గాల వైపు వెళ్లకూడదని తెలిపారు. ధ్యానం, యోగ, నిస్వార్థ సేవ, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, మాదకద్రవ్యాలకు బానిసలు అయితే జీవితాన్ని నష్టపోతారని తెలిపారు. సమాజంలో మంచి లక్షణాలతో ఎదిగి అందరికీ ఆదర్శంగా ఉండాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మసేవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు కెరీర్ గైడెన్స్ పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా మంచిర్యాల

**- మంచిర్యాల లో క్యాన్సర్ ఆసుపత్రికి అనుమతి - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

గతంలో ఎన్నడూ లేని విధంగా మంచిర్యాల ను అభివృద్ధి చేయబోతున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శుక్రవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మంచిర్యాలలో క్యాన్సర్ చికిత్స ఆసుపత్రి మంజూరు అయినట్లు ఉత్తర తెలంగాణ లో మంజూరు అయిన నాలుగు ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాలలో ఏర్పాటు కు పచ్చ జెండా ఊపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు కృత్ఞతలు తెలిపారు. ముల్కల్ల నుంచి బసంత్‌నగర్ అనుసంధానంగా గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ ఆరంభమైందన్నారు. బ్రిడ్జి నిర్మాణం జరిగితే దూరభారం తగ్గుతుందని తెలిపారు. డిసెంబరులో వేంపల్లి పరిశ్రమల నిలయంగా మారుస్తున్న తరుణంలో బసంత్ నగర్‌లో ఎయిర్ పోర్ట్ మంజూరు కావడం పరిశ్రమల ఏర్పాటుకు దోహదం చేస్తుందని తెలిపారు. మంచిర్యాలలో రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రామా ఆసుపత్రి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంకు, క్యాన్సర్, ఆయుష్ ఆసుపత్రులు ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 81 కోట్లు కోర్టు భవనాలు నిర్మాణంకు మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే కాగజ్ నగర్‌కు వెళ్లాల్సిన ఈఎస్ఐ ఆసుపత్రి మంచిర్యాల కు మంజూరైందని కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలం కేటాయించినట్లు వివరించారు. రాళ్ళవాగు పై వంతెన నిర్మాణం, వంద ఫీట్ల రోడ్‌కు ఉన్న ఆటంకాలను తొలగిస్తామని చెప్పారు. మంచిర్యాలలో నిరుపేద లకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాలలో 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. మంచిర్యాలలో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేల కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.



## రోడ్లపై సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి

**ఉట్నూర్ నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్..**

ఉట్నూర్ మండలంలోని పలు రోడ్లు ప్రమాదకరంగా మారాయి. కాగా ఉట్నూర్ మండలంలోని రామ్ లింగంపేట్ నుండి హస్నాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా మారాయి. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు జంకుతున్నారు. కాగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడడం లేదని వెంటనే పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. అలాగే ప్రమాదకర మూలమాలపుల వద్ద సుచిక బోర్డులను ఏర్పటు చేయలని వాహనదారులు స్థాన గ్రామస్తులు కోరారు.



## నమ్మిన ప్రజలను ఎప్పుడు మోసం చేయను

**... బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**తలమడుగు, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ నన్ను నమ్మి గెలిపించిన ప్రజలను మోసం చేయనని వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఎక్కడికైనా వెళ్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని ఆర్ అండ్ (బి) రోడ్డు నుంచి పల్లి బి గ్రామం వరకు రూ. 2.33 కోట్లు , ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పల్లి (కె) వరకు రూ. 2.33 కోట్లు , బరంపూర్ నుంచి అర్లి (కె) గ్రామం వరకు రూ. 2 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారంరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువతో సన్మానించారు. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు కూడా చక్కటి రోడ్ల సౌకర్యం కల్పించాలన్న గత ప్రభుత్వ ఆలోచనతో ఈ రోడ్లకు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఎన్నో ఏండ్ల కలగా మిగిలిన రోడ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీ మంచి కోరే వ్యక్తిగా ఎల్లప్పుడూ మీ కష్ట శుఖాల్లో భాగమవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్ నాయకులు కేదరేశ్వర్ రెడ్డి అబ్దుల్లా అభిరామ్ రెడ్డి శాస్త్రి మల్కు సురేందర్ రమకాంత్ గంగాధర్ సుదర్శన్ రెడ్డి గజానంద్ రాంబాయి పల్లవి రమేష్ అజయ్ గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే ఈపి ఆపరేటర్స్ కు న్యాయం జరిగేది ఎప్పుడు ?

**- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

**మొదటి పేజీ తరువాయి...**


ఇప్పుడు యాజమాన్యం చేస్తున్న తీరును బట్టి ఈ పి ఆపరేటర్స్ ప్రస్తుతం గ్రేడ్‌ల కోసం అందరిని ఆడుకునే బిచ్చగాడి వలే చేయడం సరైన పద్ధతి కాదని, గత అనేక సంవత్సరాలుగా ఏ గ్రేడ్ మిషన్ నడుపుతున్నందువల్ల ఏ గ్రేడ్ యాక్టింగ్ కట్టిస్తున్నారు, మరి ఏ గ్రేడ్ యాక్టింగ్ కట్టిస్తూ ఎంతకాలమని ప్రమోషన్ ఇవ్వకుండా ఇలా జాప్యం చేయడాన్ని కార్మికులు ఎలా చూస్తారు, కార్మికులకు సమయానికి రావలసినటువంటి గ్రేడ్ లను ఇవ్వకుండా ఆర్థికంగా నష్టం చేకూర్చితే ఊరుకునే ప్రసక్తి లేదని, సమయానికి ఇవ్వాల్సిన ప్రమోషన్లు ఇవ్వకుండా తాత్సర్యం చేసినట్లయితే రాబోయే రోజులలో సింగరేణి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఇప్పటికైనా కార్మికులకు రావలసినటువంటి గ్రేడ్లను బ్యాక్ డేట్‌తో ఇచ్చి ఏరియస్ కట్టించాలని ఇట్టి విషయం కోసం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో మాట్లాడి ఇప్పివ్వకుండా ఉచిత మాస్టర్లుతో కాలం గడుపుతూ కాలయాపన చేస్తూ కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా వ్యవహరిస్తున్నాయని, ఇప్పటికైనా యాజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు మేల్కొని న్యాయంగా కార్మికులకు రావాల్సినటువంటి ప్రమోషన్లు బ్యాక్ డేట్‌తో ఇప్పించాని, లేనిచో కార్మిక వర్గంలో కార్మిక సంఘం ఉనికి ఉందా లేదా అనే అనుమానాన్ని వ్యక్తం చేయడమే కాకుండా,కార్మికుల హృదయాలలో నమ్మకం కోల్పోయి దౌర్భాగ్యమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బెజ్జూర్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్

**బెజ్జూర్,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్ఐగా కె.ప్రవీణ్ బాధ్యతలను స్వీకరించారు. లింగాపూర్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బెజ్జూర్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్యలు ఉన్నా నిస్సందేహంగా తనను నేరుగా సంప్రదించాలని కోరారు. శాంతిబద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు. అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## యువతి కనబడుటలేదు

**సోన్, నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సిద్దులకుంట గ్రామానికి చెందిన యువతి కాల మనూష(20) కనబడుటలేదని ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిలకుంట గ్రామానికి చెందిన కాల నడిపి మల్లు, లక్ష్మిల కూతురు కాల అనూష నవంబర్ కాలేజీకి వెళ్లి 12వ తేదీన బోధన్ లోని తాను చదివిన కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తీసుకొని వస్తానని ఇంట్లో చెప్పి, ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తల్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. యువతి తాను ఇంటి నుంచి వెళ్లే సమయంలో బ్లూ రంగు టాప్ వైట్ రంగు పాయింట్ గల పంజాబీ డ్రెస్ వేసుకొని వెళ్ళిందని, యువతి తల్లి కాల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె. గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పల్టీ కొట్టిన టిప్పర్ లారీ

**- డ్రైవర్ కు స్వల్ప గాయాలు**

**రామకృష్ణాపూర్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం టిప్పర్ లారీ పల్టీ కొట్టింది. రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు వెళ్లే రహదారి మధ్యలో క్యాతనపల్లి రైల్వే గేట్ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. బ్రిడ్జిపై పనులు జరుగుతున్న సందర్భంగా ప్రమాదకరంగా మూలమలుపు ఉండడంతో టిప్పర్ లారీ బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ గట్టయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ లారీ స్టీరింగ్ ఒక్కసారిగా పట్టుకోవడంతో ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ తెలిపాడు. ఏదేమైనప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో నడుస్తున్న వాహనాలు కండిషన్ గా ఉన్నాయో లేదో అని స్థానికులు సందేహాన్ని వ్యక్తపరిచారు. ఫ్లై ఓవర్ పై మూలమలుపు అతి ప్రమాదకరంగా ఉండడంతో రానున్న రోజుల్లో ఇంకెన్ని ప్రమాదాలు జరుగుతాయో అని స్థానికులు వాపోయారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


**నిర్మల్ నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వా పేట్ గ్రామంలో పిఏసిఎస్ మంజులాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులకు కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, గ్రామీణ తహసిల్దారు సంతోష్, తదితరులు ఉన్నారు.

## అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**భైంసా రూరల్,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం. ఆంజనేయులు లోకేశ్వరం మండలం పంచగుడి గ్రామంలో ఒక కార్యక్రమంలో మిగిలిపోయిన




బిర్యాని,పప్పు,వంకాయ కూరలను సేకరించి దేగాం గ్రామ పరిసరాల్లోని ఇటుక బట్టీలలో నివసిస్తున్న పేద ప్రజలకు,భైంసా చుట్టుపక్కల ప్రాంతాలలో గల నిరుపేదలకు ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది.అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ శుభకార్యాలలో మిగిలిన ఆహార పదార్థాలు పారవేయకుండా తమకు సమాచారం అందిస్తే పేదల ఆకలిని తీరుస్తామని తెలిపారు.

## పెళ్లి పేరుతో మోసం .. వ్యక్తికి పదేళ్లు జైలు

**వాంకిడి నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మోసం చేసిన వ్యక్తికి 10సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.25 వేలు జరిమాన విధిస్తూ జిల్లా సేషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ శుక్రవారం తీర్పునిచ్చారు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని



తెజాపూర్ గ్రామానికి చెందిన నగోషె వినేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమ. పెళ్లి పేరుతో శారీరకంగా లొంగదీసుకున్నాడు. మూడు సంవత్సరాల తర్వాత పెళ్లి చేసుకుందామని యువతి కోరగా దానికి వినేష్ నిరాకరించాడు. దీంతో బాధిత యువతి 2021 నవంబర్ 20 తేదీన వాంకిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడిపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. పిపి జగన్మోహన్ రావు సాక్షుఉలను కోర్టులో హాజరుపర్చి విచారించగా నేరం రుజువైంది. ఈ మేరకు జిల్లా జడ్జీ నిందితునికి పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమాన విధించారు.

### వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన





వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని,సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని, సన్నరకం,దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని,తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు,మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని,కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.వరి పంట పూర్తి కోత దశకు వచ్చిన తరువాత హార్వెస్టర్ యంత్రంలో నిర్దిష్ట ఫ్యాన్ వేగంతో పంట కోయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో తూకం,తేమ యంత్రాలు,త్రాగునీరు,నీడ,గన్నిసంచులు,టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,కొనుగోలు సమయంలో సంబంధిత రైతులకు రశీదు జారీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు ఆకుల శంకరయ్య,మల్లేష్, వెంకటస్వామి,పెద్ద మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారిపై

## నిరంతరం గస్తీ నిర్వహించాలి-డీఎస్పీ నాగేందర్

**నేరడిగొండ నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రహదారిపై నిరంతరం గస్థి నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఉట్నూర్ డిఎస్పీ నాగేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీలో భాగంగా ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా డీఎస్పీ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి సరైన సూచనలు చేశారు.రానున్న రోజుల్లో పంచాయతీ ఎన్నికలు ఉన్నంధున విలేజ్ పోలీస్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తు పని చెయ్యాలని,జాతీయ రహదారిపై నిరంతరం గస్థి నిర్వహిస్తు ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి మేరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సి.ఐ భీమేష్,నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాలయాలకు పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలి- బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందంర్

**బోథ్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాలకు పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలని, టెండర్ దశలో ఉన్న బోథ్ పట్టణ కేంద్రంలోగల శ్రీ భక్త శివ మార్కండేయ ఆలయానికి టెండర్లు పిలవాలని బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని సచివాలయంలో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వ హయాంలో అన్ని దేవాలయాలకు కావలసిన నిధులు మంజూరు చేస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలగజేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు, గిరిజన ఆదివాసి గూడాలలో వారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా దేవాలయాల నిర్మాణానికి కృషి చేయాలని, బోత్ శివ మార్కండేయ ఆలయానికి అవసరమగు నిధులు మంజూరు చేయించడంతోపాటు, ప్రారంభోత్సవానికి రావాలని మంత్రిని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్, మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోమురం కోటేశ్వర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు భోజన్న , మాజీ ఎంపీపీ మల్లేష్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

ములుగు జిల్లా మేడారం గ్రామంలో కొలువుదీరిన ఆదివాసుల ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మలను ఖానాపూర్ నియోజకవర్గ



శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. వారి వెంట సమ్మక్క సారక్క దేవాలయం ఈఓ కొప్పుల రవి, పూజారి స్వామి తదితరులు ఉన్నారు.

## జి టి హాస్టల్ని తనిఖీ చేసిన సింగరేణి అధికారి

**శ్రీరాంపూర్, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ శుక్రవారం నస్పూర్ కాలనీలోని జి టి హాస్టల్ ను, ఆర్కే పై కాలనీ, కృష్ణ కాలనీ, శ్రీరాంపూర్ కాలనీలోని క్వార్టర్లలో నీటి సరఫరా, విద్యుత్ సప్లై, పారిశుద్ధ్యం, సంబంధిత అంశాలను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవిందరావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్,ఎం వి టి సి మేనేజర్ కల్లూరు వెంకట రామారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 23 నవంబర్ 2024

### పట్టణ ప్రాంతాలలో
## వంద పన్నులు వసూలు పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ శాఖ పరిధిలోని పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రకాల పన్నుల వసూలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయానికి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల వ్యాపారాలకు సంబంధించి వాణిజ్య లైసెన్సులను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు సంబంధిత లైసెన్సులను పొందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు సమాచారం అందితే వెంటనే ఆక్రమణలు తొలగించి భూములను రక్షించాలన్నారు. మెప్మా శాఖ వారి పరిధిలోని అన్ని పనులను వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. నర్సరీలలో మొక్కలను పెంచేందుకై విత్తన టెండర్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, మనోహర్, రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నరికిన ఒకరు బైండోవరు

**జన్నారం, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ రేంజ్ పరిధి లో చెట్లను నరికి అక్రమ రవాణా చేస్తున్న మండలంలోని బాదం పెల్లి గ్రామానికి చెందిన జాడి రాజం అనే వ్యక్తిని శుక్రవారం తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు జన్నారం ఇంచార్జీ రేంజ్ ఆఫీసర్ సుస్మా రావు తెలిపారు. గత పది రోజుల క్రితం ఇలాంటి అభియోగం పై ఇద్దరిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.




### బ్యాంకు సేవలపై
## అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

**వాంకిడి నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కనర్గాం ప్రాథమికోన్నత పాఠశాలలో రమేష్ కళాజాత బృందం ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు ఆట. పాటలతో, మ్యాజిక్ షోలు నిర్వహించి బ్యాంకు సేవలను వివరించారు. అనంతరం మేనేజర్ జాడి కృష్ణ మాట్లాడుతూ బ్యాంకులో పొదుపు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వాల నుంచి బ్యాంకుల ద్వారా పిల్లలకు, పెద్దలకు అందిస్తున్న భీమా పథకాలను వివరించారు. అన్లైన్ మోసాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్, శ్రీముఖ్ పాఠశాల సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

**బోథ్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం క్రీడా పరికరాలను అందజేశారు. ఒకసారి వివరాల్లోకి వెళితే పాముల విష్ణు అనే గ్రామ యువకుడు పాఠశాలలో క్రీడా పరికరాల కొరతను గూర్చి పాఠశాల సిబ్బంది




విష్ణు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విష్ణు ఆ విషయాన్ని దన్నూర్ బి అభివృద్ధి ఫోరం సోషల్ మీడియా గ్రూప్ లో పోస్ట్ చేశారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చౌకి చంద్రకాంత్ స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.కె హైదర్ అలాగే ప్రైవేటు చిరు ఉద్యోగి రత్నాపురం లింగన్న స్పందించి పాఠశాల పూర్వ విద్యార్థులుగా తమ వంతుగా ఆర్థిక విరాళల రూపంలో 8వేలు అందించారు. దీంతో ఆ విరాళాలతో క్రీడా పరికరాలను కొని స్కూల్ సిబ్బందికి శుక్రవారం డాక్టర్ గంగారం చేతుల మీదుగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజుకు అందించారు. మానవతా దృక్పథంతో యువకులు చేసిన సహాయాన్ని గ్రామస్తులు అభినందనలతో కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, వ్యాయమా ఉపాధ్యాయురాలు సంగీత, షేక్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు సోయాబీన్ కొనుగోలు బంద్

**నేరడిగొండ ,నవంబర్22 ,సూర్య మేజర్ న్యూస్:**

సోయాబీన్ నిలువలు అధికంగా రావడం వలన సోయాబీన్ కొనుగోలు తాత్కాలికంగా రెండు రోజులు నిలిపివేయడం జరుగుతుందని ఏఎంసి ఇంచార్జి పండరీ సిఈఓ భూషణ్ లు పేర్కొన్నారు. శుక్రవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ నెరడిగొండ మండల పరిధిలోని మార్కెట్ యార్డులో సోయాబీన్ పేరుకుపోయినందుకు ఈ నెల తేదీ23 నవంబర్ 2024 శనివారం నుండి 24 నవంబర్ 2024 ఆదివారం రోజు వరకు సోయాబీన్ కొనుగోలు బంద్ పాటించడం జరుగుతుందని. సోయాబీన్ నిలువలు అధికంగా రావటం వలన సోయబిన్ కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేసి,తిరిగి 25/11/2024 సోమవారం నుండి యధాతధంగా కొనుగోలు జరపడం జరుగుతుందని,ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించీ సహకరించాలని పేర్కొన్నారు.

## బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం



**భైంసా టౌన్,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన సిందే ఆనంద్ రావు పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన రాథోడ్ రామానంద్ ను ముధోల్ మండలం ఎడ్ బిడ్ తండా గ్రామానికి చెందిన గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ రాథోడ్ రామానంద్ భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని అన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్



**శ్రీరాంపూర్, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్ ఆర్ పి 1 గనిలో నాగాలు చేస్తున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, గని క్యాంటీన్ హాలులో శుక్రవారం ఎస్ఆర్పి 1&3 గ్రూప్ ఏజెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రూపు ఏజెంట్ మాట్లాడుతూ, 2024 వార్షిక సంవత్సరంలో 100 కన్నా తక్కువ మస్టర్లు, చేసిన ఉద్యోగులను, కౌన్సిలింగ్ నిర్వహించినామని అన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం అదృష్టమని, సక్రమంగా విధుల కు హాజరై, వృత్తిలో ఉన్నత స్థాయికి చేరుకొని, తద్వారా కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టుకోవడమే కాకుండా, పిల్లలకు ఉన్నత విద్యావంతులుగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి గని మేనేజర్ విజయ్ కుమార్, గని సంక్షేమ అధికారి ఎస్ సాధన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నవిపేట మండల చైర్మన్‌గా డి.రాకేష్ ఎంపిక

**భైంసా రూరల్,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం, ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చైర్మన్ డాక్టర్ సాప పండరి నవిపేట మండల చైర్మన్ గా డి.రాకేష్ ను ఎంపిక పెంచుకోవడం జరిగింది. ఇకపై బాల్యవివాహాలను అరికట్టడం,బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం,భూ కబ్జాలను అరికట్టడం,బాలల హక్కుల గురించి,మానవ హక్కుల పరిరక్షణ గురించి,బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం,రాజకీయ,సామాజిక, విద్య,వైద్య, అన్యాయ,అక్రమాల విషయాలలో ప్రశ్నించే గొంతుకగా రాకేష్ పని చేయాలని తెలిపి ఐడి కార్డు,అనుమతి పత్రమును గ్రామ యువకుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నవీన్ రాజ్,కాంతం రెడ్డి, భరత్,నవీన్,సాయి తేజ,మోహిష్, రుషి,ఆదిత్య,చందు,ఇబ్రహీం పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య



### గర్భస్థ మహిళల మరణాలను నిర్మూలించేందుకు


# పటిష్ట చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

గర్భస్థ మహిళల మరణాలను నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను





ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్కు గర్భిణుల గుర్తింపు, గర్భస్థ మరణాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై వారానికి కొందరు వైద్యులు, సిబ్బంది చొప్పున విస్తృత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. హై రిస్క్ గర్భస్థ మహిళలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ హెల్ప్ లైన్ కేంద్రాల ద్వారా నలుగురు ఏఎన్ఎం, సిబ్బంది గుర్తించిన హై రిస్క్ గర్భిణీ మహిళాలకు ఒక్కొక్కరిగా ఫోన్లు చేసి, వారి ఆరోగ్య స్థితి గతుల వివరాలను తెలుసుకొని, వారికి అవసరమగు వైద్య సేవల వివరాలను తెలియజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైరిస్క్ గర్భిణులకు సంబంధించిన వివరాలు, వారి స్థితిగతులకు సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవడానికి నెలవారీగా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు హైరిస్కు గర్భిణుల ఆరోగ్య వివరాలను తెలుసుకుంటూ, మెరుగైన వైద్య సేవలను సూచిస్తూ గర్భస్థ మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గర్భిణులలో హృదయ సంబంధ సమస్యలు గుర్తించినట్లయితే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో టూడీ ఎకో వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సంబంధిత వైద్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. గర్భం దాల్చిన వెంటనే మహిళలందరూ అవసరమైన మేరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు వివిధ రక్త పరీక్షలను చేసుకొని మందులను వాడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. రాజేందర్, వైద్యులు సురేష్, శ్రీనివాస్, సౌమ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉట్నూర్ మండలంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఉట్నూర్ ,నవంబరు 22, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రావణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి, బీర్సాయిపేట, ఉట్నూర్, లక్కారం తదితర గ్రామాల్లో శనివారం లైన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. కాగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

# యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా

### - హైకోర్టు నుండిఅధికారులకు నోటీసులు - కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తున్న అధికారులు

**బెల్లంపల్లి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని బెల్లంపల్లి తాసిల్దార్‌కు ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి



వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని,పాలిటెక్నిక్ కళాశాల ముందు గల దాదాపు 20 లక్షల రూపాయలు విలువ చేసే భూమి,అలాగే 2వ వార్డ్ ఇందిరమ్మ కాలనిలోని అంగన్వాడీ సెంటర్‌కు సంబందించిన భూమిని కొంతమంది అధికారుల,ప్రజాప్రతినిధుల అండదండలతో అద్దు, అదుపు లేకుండా కబ్జా చేస్తున్నారని,నకిలీ పేపర్స్ సృష్టించి కోర్టులను సైతం బురిడీ కొట్టిస్తూ స్టే ఆర్డర్స్ తీసుకువస్తున్నారని,అధికారులకు పలుసార్లు విన్నవించిన కేవలం వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఫలితం లేకుండా పోతుందని,అధికారులను ప్రశ్నిస్తే అవి కోర్టులో ఉన్నాయని ఏమి చేయలేమని చేతులు దులుపుకుంటున్నారని,ప్రభుత్వ భూమని తెలిసిన ఏమి చేయలేక పోవడమే కాక కబ్జా దారులు అధికారులకు పంపిన కోర్టు ఆడర్స్‌కు బదులు వీరు తిరిగి కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తూ ఉండటం వల్ల కబ్జాదారులు ఇదే అదునుగా భావించి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారని,ఇప్పటి వరకు ఎంతమంది ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని అధికారులకు కంప్లీట్ చేశారో,ఎంతమంది కోర్టు నుండి నోటీసులు చూపెట్టారో,పంపారో,ఎన్ని అక్రమ కట్టడాలు కూల్చివేశారో,కోర్టుల నోటీసులు పంపించిన భూములు ప్రభుత్వ భూముల, ఇతర భూముల ఏమైనా గుర్తించారో,ప్రభుత్వ భూములైతే ఎన్నింటిపై కోర్టులో వీరికి వ్యతిరేకంగా కౌంటర్లు దాఖలు చేశారో,ఎంతమంది పై క్రిమినల్ కేసులు బుక్ చేశారో వీటన్నింటిపై అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని,ప్రభుత్వ భూములను కాపాడాలని నిజమైన నిరుపేదలకు పంచాలని లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా గెజిటెడ్ అధికారుల

# కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్- హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి ఎ. పరమేశ్వర్ రెడ్డి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా గజిటెడ్ అధికారుల జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కమిటీ ఎన్నికలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్-హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి ఎ. పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, అసోసియేట్ అధ్యక్షులుగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. ఎం. విజయ్, ఉపాధ్యక్షులుగా నాయక్ తహసిల్దార్ జాదవ్ జితేందర్, కౌటాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్-మహిళ గా ఖజానా శాఖ ఉప అధికారి జి. భానుమతి, కార్యదర్శిగా నాయబ్ తహసిల్దార్ ఎస్. పోచయ్య తో పాటు మొత్తం 15 మందితో కూడిన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

### గ్రంథాలయాలను ఉపయోగించుకొని

# విజ్ఞానవంతులు కావాలి

### - పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం అన్ని రకాల పుస్తకాలను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష

**నిర్మల్ నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞానవంతులు కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమ అభ్యర్థుల కోసం అన్ని రకాల పుస్తకాలను సరిపడినన్ని అందుబాటులో







ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కుర్చీల కొరత రాకుండా చూడాలన్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడుతూ, వారికి గల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సమయపాలనను పాటిస్తూ శ్రద్ధగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రంథాలయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలి, తాహసిల్దార్ రాజు, అధికారులు మోహన్ సింగ్, విజయ శ్రీ, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# టాక్సీ ప్లేట్ కార్లు / టాక్సీ లకు టి -ప్రైడ్ పథకం రాయితీ మినహాయింపు

### - జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మదిరే అశోక్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అమలు చేస్తున్న టి -ప్రైడ్ పథకంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి టాక్సీ ప్లేట్ కార్లు / టాక్సీ లకు అందించే రాయితీ పథకం నుండి మినహాయించడం జరిగిందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మదిరే అశోక్ ఒక ప్రకటనలు తెలిపారు. రవాణా రంగంలో భాగంగా జె. సి. బి.లు, డెలివరీ వ్యాన్లు, జట్ కింగ్ మెషిన్లు, టాక్సీ ప్లేట్ కార్లు, టాక్సీలు రాయితీ ద్వారా పొందడం జరిగిందని, డిసెంబర్ 1వ తేదీ నుండి టాక్సీ ప్లేట్ కార్లు / టాక్సీ లకు సబ్సిడీ పొందేందుకు టి-ప్రైడ్ పథకం నుండి మినహాయించడం జరిగిందని, టాక్సీ ప్లేట్ కార్లకు తప్ప మిగతా వాహనాలు అన్నింటికీ పథకంలో ఎలాంటి మార్పులు చేయలేదని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు వర్గాలకు చెందిన వారు మార్పులను గమనించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.